సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 02, మే 2024 పేజీలు - 8

## కళ్యాణం తంతులో మాంగల్య ధారణ చూపిస్తున్న పూజారి



### కళ్యాణంలో పాల్గొన్న భక్తులు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమై నాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ

మిగతా 2లో

# ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేసి తీరుతాం

- మూడేళ్లలో ఎస్ఎల్బీసీ సొరంగాన్ని పూర్తి చేయిస్తా
- బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూసిలో వేసినట్లే
- జూన్ రెండు నుంచి నల్గొండ నియోజకవర్గంలో వాలంటరీ వ్యవస్థ
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- రాష్ట్రంలో ఏ అభివృద్ధి చేసినా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసింది : మాజీ మంత్రి జానారెడ్డి
- పార్లమెంట్ ఎన్నికల్లో నా గెలుపు మీ అందరికీ : ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి





**నల్లగొండ జిల్లా బ్యూరో**

ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం నల్గొండ పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన నల్గొండ నియోజకవర్గ బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ రుణమాఫీ చేయకపోతే దేనికైనా రెడీ అని, ప్రజలకు ముందుకు వెళ్ళమని మంత్రి పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. అధికారం కోల్పోవడంతో పాటు కవిత జైలుకు వెళ్లడంతో కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. లక్షల కోట్లు సంపాదించుకున్న కుటుంబం పరిస్థితి ఏమైందో ప్రజలందరికీ తెలుసునని వ్యాఖ్యానించారు. హరీష్ రావు రెండు పేజీల దొంగ రాజీనామా లెటర్ రాసుకు వచ్చిందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూసిలో వేసినట్లేనని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం సోనియా గాంధీదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు. మతసామరస్యానికి ప్రతీక కాంగ్రెస్ పార్టీ అని ఈ విషయాన్ని రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా నిరూపించాడని పేర్కొన్నారు. మత విద్వేషాలతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పట్టించుకోలేదని విమర్శించారు. వచ్చే మూడేళ్లలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేయిస్తానని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన వెంటనే రూ.700 కోట్లతో నల్గొండ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి అందరం టీం వర్క్‌గా పని చేస్తున్నామని అన్నారు. నల్లగొండ నియోజకవర్గంతో పాటు జిల్లా అభివృద్ధి

మిగతా 2లో

### శ్రీ శ్రీ కూర్మాచల సీతా రామచంద్రస్వామి

## వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

### ఎమ్మెల్యే బాలునాయక్‌కి జాతరకు ఆహ్వానం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మోదుగుల మల్లెపెల్లి గ్రామంలోని శ్రీ కూర్మాచల సీత రామచంద్రస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక శాసన సభ్యులు ఎమ్మెల్యే నేనవత్ బాలునాయక్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ జాతర బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే బాలునాయక్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్ల ప్రేమలత వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి జంగిటి నర్సింహ, యుగంధర్, యువ నాయకులు అల్వాల రమేష్, అజారుద్దీన్, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.



## రాబందుల కోరల్లో ప్రభుత్వ భూములు



### రెవెన్యూ అధికారుల అండతో పట్టాలెక్కిన వైనం

### అక్రమ రిజిస్ట్రేషన్లతో లక్షలు దండుకున్న అధికారులు

### ఎస్సీ, బీసీ వసతి గృహాలకు స్థలం దొరకని దుస్థితి

### గత ప్రభుత్వ అండతో అవినీతికి తెరలేపిన అధికారులు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ మండలం హైదరాబాదు నగరానికి అతి సమీపంలో ఉండడంతో ఇక్కడి భూములకు డిమాండ్ పెరిగింది. హైదరాబాద్ నుండి బడా రియాల్టర్లు వచ్చి ఇక్కడ భూములు కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపార కేంద్రంగా మార్చేశారు. ఇదే అవకాశంగా చూసుకుని గత ప్రభుత్వ హయాంలో పదవిలో ఉన్న కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రభుత్వ భూములను అప్పనంగా ఆక్రమించారు. రెవెన్యూ అధికారులకు లక్షలు గుమ్మరించి కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను ఆ రాబందులు కొట్టేసారని ప్రజలు అనుకుంటున్నారు. సంబంధిత రికార్డులను సైతం తారుమారు చేశారన్న ఆరోపణలు అప్పట్లో బలంగానే వినిపించాయి. ఇదిలా ఉంటే కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ, బీసీ వసతి గృహాలకు ప్రభుత్వ స్థలాలు లేక ప్రైవేటు బిల్డింగ్ ని ఆశ్రయిస్తున్న పరిస్థితి నెలకొంది. ఎస్సీ హాస్టల్ బిల్డింగ్ ఇరుకైన గదులతో ఉండడంతో అందులో చదవడానికి సరైన వాతావరణం లేక అందులో చేరడానికి విద్యార్థులు ఆసక్తి చూపలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వ భూములను మాయం చేసి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మండల వ్యాప్తంగా ఎన్ని ఫిర్యాదులు వచ్చినా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను కబ్జా కోరల నుండి విడిపించి ప్రభుత్వ అవసరాలకు ఆ భూమిని వినియోగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్‌తోనే భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డితో పాటు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిందించారు. ఈ సందర్భంగా శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే దేశం,రాష్ట్రం అభివృద్ధి సాధించిందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ అధికారంలో ఉండి లక్షల కోట్లు అప్పుచేసి లూటీ చేశారన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే చామల కిరణ్‌కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్,బాలరాజు,ఇంద్రసేనా రెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లతో కార్మికుల భవిష్యత్ అంధకారం

## – ఎండీ ఇమ్రాన్




భువనగిరి మేజర్‌న్యూస్ఃమేడే స్ఫూర్తితో ఇటివల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 లెబర్ కోడ్‌లు తీసేటంత వరకు అందరం కలసి కేంద్ర ప్రభుత్వం పై పోరాటాలను చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పలుచోట్ల అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాటలాడుతు కార్మిక వర్గం 100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకు కార్మిక సంక్షేమ చట్టాలను తొలగించి వాటి స్దానంలో 4 లెబర్ కోడ్‌లతో కార్మికుల భవిష్యత్ అంధకారం కానున్నదని,వాటి రద్దుకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గనబోయిన వెంకటేశ్, సామల భాస్కర్,నాయకులు ముంతాజ్ బేగం,వసంత,నర్సింహ, సత్యనారాయణ, జిన్న తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా నరాల భూపాల్



భువనగిరి మేజర్‌న్యూస్ఃబిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా నరాల భూపాల్‌ను జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ నియమిస్తు, నియామకపు ఉత్తర్వులను అందజేసారు. ఈ సందర్భంగా నరాల భూపాల్ మాటలాడుతు తనపై నమ్మకం ఉంచి తనను జిల్లా కార్యవర్గంలోకి తీసుకున్న జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌కు ప్రత్యేక ధన్యవాదంలు తెల్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్ధి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం తన వంతుగా కృషి చేస్తానని తెల్పారు. ఈ కార్యక్రమములో చంద మహేందర్ గుప్తా,పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించండి

## పైళ్ల ఆశయ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఎం కార్యకర్తలు గ్రామ ప్రజలు సానుభూతిపరులు ఇంటింటి ప్రచారమును బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పైళ్ల ఆశయ్య పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యం కొరత నుండి మన గ్రామాలను కాపాడుకోవాలంటే ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జాహింగిర్ ని గెలిపించాలని అన్నారు. అదేవిధంగా బోనగిరి పార్లమెంటు పరిధిలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో ఒకపక్క ధన బలంతో వస్తున్న అభ్యర్థులకు, మరోపక్క ప్రజా బలంతో వస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థికి జరుగుతున్న యుద్ధంలో ప్రజలు సిపిఎం పార్టీని ఎర్రజెండాను ఎగరవేస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా 10 ఏండ్లుగా బిజెపి ప్రభుత్వం ఆలయాలు మతం పేరుతో రాజకీయాలు చేస్తుందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి కులాలు, మతాలు పేరుతో రాజకీయాలు చేస్తున్నారు తప్ప ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. దళితులు మహిళల మైనార్టీలపై దాడులు పెరిగాయని రాజ్యాంగ సంస్థలే ఆయుధాలుగా రాజకీయ దాడులు చేస్తున్నారని రాజ్యాంగాన్ని రద్దు చేసే విధంగా చూస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని ప్రభుత్వ సంస్థలను సామాజిక న్యాయాన్ని రిజర్వేషన్లను నిలబెట్టుకోవాలంటే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అవకాశం కోసం రాజకీయాలు కొనసాగిస్తున్న ఈ పార్టీలను కూడా ఓడించి ప్రజా ఉద్యమాలను అనునిత్యం ప్రజాసేవకు అంకితమైన ఉన్న సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ని ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, కో ఆప్షన్ ఎస్.కె మదర్,మండల కమిటీ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, పంతంగి గ్రామ శాఖ కార్యదర్శి అంతటి అశోక్, రత్నం శ్రీకాంత్, సిద్ధ గొని శ్రీకాంత్, నాయకులు గుడ్డేటి నరసింహ, మీసాల లింగయ్య, కడగంచి రాజేష్, నందగిరి వెంకటేష్, నక్క లింగస్వామి, చీరక అలివేలు, బోయ బాల నరసింహ, బర్రె రాజు పెరియార్, రోడ్డ శివకుమార్, సుక్క శ్రీకాంత్, రొడ్డ భగత్ సింగ్, సుక్క రమేష్,చేకూరి రమేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్ది క్యామ మల్లేష్‌ను గెలిపించాలి

## – అబ్బగాని వెంకట్ గౌట్



భువనగిరి మేజర్‌న్యూస్ఃబడుగు బలహీన వర్గాల బీఆర్ఎస్ పార్లమెంట్ భువనగిరి అభ్యర్ది క్యామ మల్లేష్‌ను అత్యధిక మోజార్టితో గెలిపించాలని భువనగిరి మాజీ మార్కెట్ కమీటి వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా మాటలాడుతు "ఆరు గ్యారంటి"పథకాలతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసినదని,ఇట్టి విషయంను తెలంగాణ ప్రజలు గుర్తించి మరల బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకరి రావాలని కోరుకుంటున్నారని తెల్పారు. అందుకు గత 30 సంవత్సరాలుగా బీఆర్ఎస్ అభ్యర్ది క్యామ మల్లేష్ ప్రజలకు లనేక సేవా కార్యక్రమములను నిర్వహిస్తున్నారని తెల్పారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో ప్రజలకు ఇచిన హమీలను నేరవేర్చలేకపోతుందని,పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఇటివల బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ చెపట్టిన బస్ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెల్పారు. ఈ సందర్భంగా భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్ది అత్యధిక మోజార్టీతో గెలుస్తారని తెల్పారు.

# ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా నాదబ్రహ్మాచారి



భువనగిరి మేజర్‌న్యూస్ఃఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా తంగళ్ళపల్లి నాదబ్రహ్మాచారిని నియమిస్తు జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ నియామకపు ఉత్తర్వులను అందజేసారు. ఈ సందర్భంగా నాద మాటలాడుతు తనపై నమ్మకంతో అధికార భాధ్యతలను అప్పగించినందుకు ,నిరంతరం బిజెపె పార్టీ అబివృద్దికి కృషి చేస్తానని తెల్పారు. నా నియామకంనకు సహకరించిన జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం బాస్కర్‌కు ధన్యవాదంలు తెల్పారు. ఈ కార్యక్రమములో ఓబీసీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా నాయకులు చందా మహేందర్ గుప్తా, గిరిధరాచారి, రత్నాపురం శ్రీశైల్యం, మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం, మాటూరి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## – మృతుడి కుటుంబానికి 21000 రూపాయలు సహాయం అందజేత



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని రత్న నగర్ కాలనీలో నివాసం ఉంటున్న మహమ్మద్ రహీం తండ్రి ఇక్బాల్ వృత్తిరీత్యా సైకిల్ టైర్ పంచర్ కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ప్రమాదవశాత్తు మంగళవారం రాత్రి మరణించారు. ఇట్టి విషయం తెలుసుకున్న మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మృతుడి కుటుంబానికి 21 వేల రూపాయలను సహాయమును బాలు మహేందర్ సహకారంతో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ 20వ వార్డు కౌన్సిలర్ బాబా షరీఫ్, బొబ్బిళ్ళ మురళి లు బుధవారం మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎజాజ్ పాష, కరీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం తంతులో మాంగల్య ధారణ చూపిస్తున్న పూజారి

(మొదటిపేజీ తరువాయి)

రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 32,27,683.

# విచ్ఛిన్నకర, మతోన్మాద బిజెపిని ఓడించాలి

**– కల్లూరి మల్లేష్**



భువనగిరి మేజర్‌న్యూస్‌:138 సంవత్సరాల క్రితం ప్రపంచ కార్మిక వర్గం పోరాడి 8 గంటల పనిదినాలను సాధించుకున్నదని,కాని నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వాటిని తీసివేసి,వాటి స్దానంలో 4లెబర్ కోడ్‌లను తీసుకు వచ్చినదని తెల్పారు.వాటిని కార్మికలోకం తీసివేసే వరకు పొరాటాలను చేయాలని సిఐటియు జిల్లా కార్యరద్శి కల్లూరి మల్లేషం అన్నారు.ఈ సందర్బంగా ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్బంగా నవ మీషన్ భగీరధ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో 138వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమములో కల్లూరి మల్లేషం మాటలాడుతు సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి 12 గంటలు పని చేయాలని కార్పోరేట్ సంస్దలకు ఊడిగం చేయాలని 4 లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చారని తెల్పారు. అందుకు నరేంద్రమోడిని గద్దె దించాలన్న రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మోడీకి తగిన బుద్ది చెప్పాలని,భువనగిరి పార్లమెంట్ నుండి పోటి చేస్తున్న సిపిఎం అభ్యర్ది ఎండీ జహంగీర్‌ను గెలిపించుకోవలసిన అవసం ఎంతైన ఉన్నదని తెల్పారు. ఈ కార్యక్రమములో సిహెచ్ శ్రీనివాస్,సిహెచ్ మల్లేష్,ఉగ్గి బాలరాజు, నాయకులు ఆశోక్,ఉపేందర్,మహేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేసి తీరుతాం

(మొదటిపేజీ తరువాయి)

కోసం ఎన్ని నిధులైన తీసుకువస్తానని తెలిపారు. నాకు పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. జూన్ 2 నుంచి నల్గొండ నియోజకవర్గంలో ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా వాలంటరీ వ్యవస్థ తీసుకువచ్చి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి నా గౌరవాన్ని కాపాడాలని కోరారు. 75 వేల నుంచి నుంచి లక్ష మెజార్టీ తీసుకురావాలని అన్నారు. ఈ ఎన్నికల తర్వాత సర్పంచ్, స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులను గెలిపించే బాధ్యత తాను, రఘువీర్ రెడ్డి తీసుకుంటామని పేర్కొన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన గుత్తా అమిత్ రెడ్డికి స్వాగతం పలికి, ఆయనకు మంచి భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రాజెక్టులు కట్టింది, గ్రామాలకు విద్యుత్ తీసుకువచ్చింది, ఇందిరమ్మ ఇల్లు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని బీఆర్ఎస్, బిజెపి నాయకులు పేర్కొనపట్ల ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు శ్రీశైల సొరంగం మార్గాన్ని 30 కిలోమీటర్లు పూర్తిచేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం 10 కిలోమీటర్లు కూడా పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపు మీ అందరి గెలుపు అని వ్యాఖ్యానించారు. ఎంపీగా తన గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డిల అడుగుజాడలో నడుస్తూ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. ఈ ఎన్నికల్లో తన గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ఇన్చార్జి నిరంజన్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్ది సుమన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండేటి మల్లయ్య, తిప్పర్తి జడ్పిటిసి పాశం రాం రెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, మహమ్మద్ బషీర్, ఇంతియాజ్ హుస్సేన్, పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు



కనగల్, మేజర్‌న్యూస్ : మేడే ఉత్సవాల్లో భాగంగా కనగల్ మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగరవేసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ దేశ ప్రజలను పట్టిపీడించే దోపిడి రాజ్యం పోయి దేశ సంపద సూచిస్తున్న కార్మికుల రాజ్యం కొరకు పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినదించారు. కార్మికులకు పనిగంటలని 12 నుంచి ఎనిమిది గంటలకు తగ్గించిన ఘనత కార్మికులదే అన్నారు ఈ పోరాటంలో ఎంతో మంది కార్మికులు బలిదానాలు చేశారని గుర్తు చేశారు. సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని పేదల పేదల పక్షాన ఎప్పటికీ పోరాటం సలుపుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి, అక్రమ్, లింగయ్య, సుల్తానా, బ్రహ్మానంద రెడ్డి, పార్వతమ్మ, మంజుల, మామిడి యాదయ్య, వేముల సాయమ్మ ఒలికి యాదయ్య, రామలింగం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ విజయవంతం

## చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే తుంగతుర్తిని సస్యశ్యామలం చేస్తాం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మందుల సామెల్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భారీ ర్యాలీని పార్టీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మందుల సామెల్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడినారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణకుమారెడ్డిని గెలిపిస్తే వచ్చే నాలుగు ఏళ్లలో తుంగతుర్తిని సశేశ్యామలం చేసే బాధ్యత నాది ఎమ్మెల్యే మందుల సామిల్ ది  కిరణ్ కుమార్ రెడ్డి దని హామీ ఇచ్చినారు. సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే కెసిఆర్ వచ్చి కమీషన్ల కొరకు కక్కుర్తి పడి, కాలేశ్వరం ప్రాజెక్టు లాంటి పనులు చేసి తొమ్మిది లక్షల కోట్ల అప్పు చేసిండని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉండి పేదలకు 200 యూనిట్ల ఉచిత కరెంటుని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం  కల్పించిందని రానున్న రోజులలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. ఆనాడు నన్ను ఎంపీగా గెలిపించారు ఇప్పుడు నా తమ్ముడు అగు కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరినారు. ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామెల్‌ను ఏ విధంగా పొట్టు పొట్టుగా పొల్లు  పొల్లు గా 52,000 మెజార్టీతో గెలిపించారు. అంతకంటే ఎక్కువ మెజార్టీతో నన్ను గెలిపించి ఆశీర్వదించాలని కోరుతున్నానని అన్నారు. ఎంపీగా నన్ను గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తెచ్చి పార్లమెంటరీ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుడిపాటి నరసయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు, టిపిసిసి జనరల్ సెక్రటరీ బాల లక్ష్మి, మండల అధ్యక్షులు గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ రాంబాబు రామ్మూర్తి రాజు తదితర కాంగ్రెస్ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని వంక మామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008 –09 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు బుధవారము పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గడిచిన విద్యా దశలో జరిగిన స్మృతులను ఉపాధ్యాయులు, విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, సత్తయ్య, వెంకటేశ్వర్లు చారి, సత్యం, పూర్వ విద్యార్థులు బొడిగే శివ, కాసుల చెందు, ఎ.ప్రియాంక, బి.మమత, వి.సతీష్, శంకర్, పరమేశ్వరి, శిరీష, మహేష్ మరియు తదితరులు ఉన్నారు.

# పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు మరో 5 శాఖలకు అనుమతులు మంజూరు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నూతనంగా మరో 5 శాఖలకు అనుమతులు మంజూరు చేసినట్లు బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, సి.ఇ.ఓ సీత శ్రీనివాస్ బుధవారము విలేకరుల సమావేశంలో తెలిపారు.అతి త్వరలోనే బ్యాకు యొక్క నూతన 5 శాఖలను కొండమల్లేపల్లి, ఇబ్రాహింపట్నం, ఆమనగల్, కల్వకుర్తి, తుర్కయంజాల్, పట్టణాలలో ప్రారంభించనున్నామని వారు తెలిపారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు 325 కోట్ల వ్యాపారము సాధించిందని, రూ. 2.57 కోట్ల నికర లాభము ఆర్జించినట్లు, ప్రస్తుతము గల 9 శాఖలకు అదనముగా 5 శాఖలను కలిపి మొత్తం 14 బ్రాంచీలుగా విస్తరించి రానున్న రోజులలో మరెన్నో మైలురాలు సాధించగలమని తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు కమిటీ మరియు ఖాతాదారులు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాయ వైస్ చైర్మన్ సూరెపల్లి రమేష్, డెరెక్టర్లు సీత దామోదర్, బొగ విజయ్ కుమార్, చిక్క కిష్ట, పున్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి ఆర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్ పాల్గొన్నారు.

# పోచంపల్లిలో ఫ్లాగ్ మార్చ్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో బుధవారము పోచంపల్లి ఎస్సై భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి నేతాజీ చౌరస్తా వరకు సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి మధుసూదన్ రెడ్డి హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రత కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఎన్నికలలో అరాచక శక్తుల ఆట కట్టడానికి సాయుధ బలగం సిద్ధంగా ఉందని ప్రజలంతా తమ ఓటుని స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రూరల్ సిఐ రాములు, ఏఎస్సైలు సైదిరెడ్డి, శంకర్ నాయక్, సిబ్బంది షరీఫ్, హుస్సేన్, వెంకటేష్, ముత్తయ్య తదితరులు ఉన్నారు.

# ఓటర్లకు తగిన మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేయాలి

### తహసిల్దార్ శ్రీనివాసరావు



నూతనకల్, మేజర్‌న్యూస్ : పార్లమెంటు ఎన్నికలు ఈనెల 13న జరగనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి తగిన మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో సెక్టార్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే సిబ్బందికి ఓటింగ్లో పాల్గొనే ఓటర్లందరికి నీటి సౌకర్యం, నీడ సౌకర్యంతో పాటు, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ జరిగే విధంగా ఏర్పాట్లు చేయాలని వారికి సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సునీత, సెక్టార్ ఆఫీసర్స్ పుల్లయ్య, మురళి బాబు, స్రవంతి, గణేష్,డిటి శ్రీధర్ నాయక్, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ నాయకులను చేర్చుకోవద్దు

### బిసీ సెల్ మండల అధ్యక్షుడు కారింగుల రాజు



నూతనకల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ పార్టీ నుండి వచ్చే నాయకులను ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవద్దని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కారింగుల రాజు కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో అహర్నిశలు శ్రమిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ నాయకులు ఎన్నో చిత్రహింసలకు గురిచేస్తూ మమ్ములను ఎంత ఇబ్బంది పెట్టినా భరించామని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశామని ఇప్పుడు ఎవరైతే ఇబ్బంది పెట్టారో ఆ నాయకులనే మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని అలా జరిగినట్లయితే మన పార్టీలో నుంచి ముఖ్య కార్యకర్తలు నాయకులు వేరే పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయని పార్టీ పెద్దలు అధిష్టానం అది గమనించాలని విజ్ఞప్తి చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ బిఆర్ఎస్ కార్యకర్తలను మాత్రమే పార్టీలోకి తీసుకోవచ్చు కానీ ముఖ్య నాయకులను ఎట్టి పరిస్థితుల్లో తీసుకోరాదని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఉప్పల పాపయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొడ్డు సైదులు, నాయకులు ఖాస శంకర్, అనంతల మధు, రఘు, మల్లేష్, సుధాకర్ రవీందర్ పాపయ్య సురేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల సంపూర్ణ మద్దత్తు కాంగ్రెస్ కే

### టీఎమ్మార్పీస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహాం

నడిగూడేం,మేజర్‌న్యూస్:మాదిగల సంపూర్ణ మద్దత్తుకాంగ్రెస్ కే అని టీఎమ్మార్పీస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహాం అన్నారు.బుధవారం మండల కేంద్రం లోపాత్రికేయులతో మాట్లాడారు.కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దత్తు ఉంటుదని ఆయన గెలుపు మాదిగలు తీవ్రంగా కృషి చేస్తారన్నారు.ఇటీవల ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ముఖ్యమంత్రిని కలిసి మద్దత్తును ప్రకటించినట్లు తెలిపారు.

# పదో తరగతి విద్యార్థులకు సన్మానం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని గౌతమి గ్రామర్ స్కూల్ విద్యార్థులు 10/10 పొందిన విధ్యార్థులు లోకేష్, విశాల్‌లకు బుధవారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిశ్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాక్షించి మరియు ఇట్టి ఫలితాలకు కారణమైన స్కూల్ యాజమాన్యాన్ని ,అధ్యాపక బృందాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి గౌతమి గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ రావుల జంగయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ టౌన్ :** నయానగర్ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో పదో తరగతి ఉత్తీర్ణులైన




విద్యార్థులను పాస్టర్ రెవరెండ్ డాక్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చ్రుచర్చ్ 30వ వార్షికోత్సవం సందర్భంగా వేసవి తరగతులు నిర్వహించారు. బైబిల్ క్లాసులో పాల్గొని బోధించిన టీచర్లకు సర్టిఫికెట్లు బహూకరించి అభినందించారు. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వంటెపాక జానకి ఏసయ్య, విజయానంద్, ద్రాక్షావల్లి, తబిత, జీవని, నాన్సి, నిమ్స్, రాంబాబు, తమలపాకుల సైదులు, స్టీఫెన్, స్రవంతి, సుధ పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు వెలువడిన ఫలితాలలో భాగంగా శ్రీ కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్ నుండి ముగ్గురు విద్యార్థులు 10/10 జిపిఏ మార్కులు సాధించినందుకు గాను విద్యార్థులను స్కూల్ యాజమాన్యాన్ని మన కార్యాలయం-మనందరి కార్యాలయంలో స్థానిక ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఎప్పుడూ కష్టపడి కాకుండా ఇష్టంతో చదువుకోవాలని ఉన్నత మార్కులు సాధించి తల్లితండ్రులకు, గురువులకు పాఠశాలకు మంచి పేరు సంపాదించారని భవిష్యత్తులో తమకు నచ్చిన కోర్స్ లను ఎంచుకొని, ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని, విద్యార్థులు మార్కులు సాధించడానికి తొడ్పాటు అందించిన శ్రీ కృష్ణవేణి పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ కట్టా వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు ఉట్కూరి వేమన్ రెడ్డి, గంధం సురేష్, నరేష్ పాల్గొన్నారు.



# బీజేపీ గెలుపు ఖాయం

### రాష్ట్ర నాయకుడు చాడ శ్రీనివాసరెడ్డి



కోదాడ, మేజర్ న్యూస్ : నల్లగొండ ఎంపీగా బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డి గెలుపు ఖాయమని రాష్ట్ర నాయకుడు చాడ శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని పెరిక హాస్టల్ ఆవరణలో ఆయన సమావేశంలో మాట్లాడారు. తమిళనాడు రాష్ట్ర బీజేపీ జనరల్ సెక్రటరీ మురుగన్, సుభాష్ చంద్రజీలతో కలిసి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపై పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. బొబ్బా భాగ్యరెడ్డి, రతన్, నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, అంబళ్ల నరేషఅ గౌడ్, నూనె సులోచన, శ్రీలత రెడ్డి, అంజి యాదవ్, యశ్వంత్, కవితారెడ్డి, వంగవేటి శ్రీనివాసరావు, ఓరుగంటి కిట్టు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ కార్యకర్త పార్థివదేహానికి

# పూలమాల వేసి నివాళులు అర్పించిన కుందూరు రఘువీర్



హాలియా, మేజర్ న్యూస్ : అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పంగ మల్లికార్జున్ (రఘువీర్ అన్న వీరాభిమాని) అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి ,వారి పార్థివ దేహానికి పూల మాలవేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్, ఈ సంధ్బంగా రఘువీర్ మాట్లాడుతూ పంగ మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కృషి చేశాడని అతని సేవ మరువలేనిదని దురదృష్టవశాత్తు మల్లికార్జున్ మరణించడం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, సీనియర్ నాయకులు కొండేటి మల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు సపావత్ పాండు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా కార్మిక దినోత్సవ వేడుకలు

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కార్మికుల పండుగ మే డే వేడుకలను నియోజకవర్గంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీలు, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని పలు పార్టీల నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, పార సీతయ్య, వంగవీటి రామారావు, పాలూరి సత్యనారాయణ, బాల్‌రెడ్డి, శ్రీనివాసరావు, బాజాన్, బాగ్దాద్, నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా మేడే ఉత్సవాలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కార్మికుల హక్కుల కోసం ఎనిమిది గంటల పని దినాలను అమలు చేయాలని సిపిఐ పార్టీ చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రధాన కార్యదర్శి పల్లెశేఖర్ రెడ్డి పాల్గొని జెండా ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... కార్మికుల హక్కుల కోసం 8 గంటల పని దినాలను తప్పక అమలు చేయాలన్నారు. 138 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో ప్రారంభమైన కార్మిక ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా విస్తరించి మే ఒకటో తేదీన మేడే ఉత్సవాలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. ఎన్నో పోరాటాలు చేసే సాధించుకున్న కార్మిక హక్కులు చట్టాలను నేటి పాలకులు తుంగలో తొక్కుతున్నార న్నారు. నేటి ప్రభుత్వాలు చట్టాలను పెట్టుబడిదారులకు, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆయన ఆరోపించారు. 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మారుస్తూ కార్మికులను బానిసలుగా తయారు చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పేరుతో కనీస వేతనాలను అమలు చేయకుండా నేటి ప్రభుత్వాలు శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని అన్నారు. అలాగే తంగేడు పెల్లి రోడ్డులో నాగులకుంట వద్ద మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ముందు పాపగళ్ల శంకరయ్య, ఆటో ట్రాలీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండాలు పిల్ల శంకర్‌లు జండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉడుతా రామలింగం, ఎస్ఏ రహమాన్, కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, కంటి పాపయ్య, కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ :** ప్రపంచంలో అనేక దేశాల్లో కమ్యూనిజం కమ్యూనిజం అంటేనే






నిజం అనికమ్యూనిస్టులుగా కార్మికులకు కర్షకులకు అండగా ఉంటామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో ఇందిరాచౌక్ నుండి పొట్టిశ్రీరాములు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కార్మికుల 12 గంటల నిర్బంధ పిన విధానం రద్దు కావాలని సాగిన పోరాటంలో 138 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో జరిగిన విరోచిత పోరాట పలితంగా ఆ పోరాటంలో రక్తంతో తడిచిన గుడ్డలనే ఎర్రజెండాలుగా మార్చుకొని ఎనిమిది గంటల పని విధానం హక్కులను సాధించుకున్నారు. కమ్యూనిస్టులు పేదల కార్మికుల కర్షకుల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూ నికరంగా జరిగేవి చెబుతారే తప్ప అబద్దాలు మాట్లాడారన్నారు. ప్రజలు కమ్యూనిష్టులకు అండగా ఉండాలన్నారు. నేడు దేశంలో త్రిబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని మోదీ అమిత్ షా ఒక ఇంజన్ ఆర్ఎస్ఎస్ మరో ఇంజన్, అదాని అంబానీలు మూడవ ఇంజన్ అని అన్నారు. పేదలను దోచి కార్పోరేటర్లకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గద్దెదించేందుకు సెక్యులర్ భావాలు గల పార్టీలని ఇండియా కూటమిగా ఏర్పడ్డామని ఇండియా కూటమి అభ్యర్థికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను,యలక సోమయ్య, నాగారపు పాండు,పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,పోషనబోయిన హుస్సేన్,ఇందిరాల త్రివేణి,తదితరులు పాల్గొన్నారు.



**బీబీనగర్ :** ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు మూడో శోభన్ హజరై మండల పార్టీ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు మండల క న్వీనర్ గాడి శ్రీనివాస్,బీబీనగర్ క్లస్టర్ బాధ్యులు కందాడి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్ట్రేలింగ్ స్టోన్ ఎక్స్ వర్కర్స్ యూనియన్,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్‌పాటు పలు యూనియన్ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ మేడే అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం అని తెలిపారు. సంపద సృష్టకర్తల ఎనిమిది గంటల పని హక్కు కోసం పోరాటం జరిగిందని అన్నారు. సమ్మె హక్కులు మరెన్నో సాధనకు పోరుబాట నేర్పిన చరిత్ర అని అన్నారు. నేడు మోడి ప్రభుత్వం హక్కులు హరిస్తు కార్మిక చట్టాలను రద్దుచేసి పన్నెండు గంటల పని విధానాన్ని తెచ్చించి కార్మికుపై పని బారం మోపిందన్నారు. స్కీం వర్కర్లతో వెట్టి చాకిరీ చేయించి శ్రామిక మహిళల వివక్షత చూపి సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలేదని అన్నారు. దోపిడిగాళ్ల పక్షం చేరినోడికి,కులం,మతం పేరును ఐక్యతను చీల్చేస్తున్నోడికి ఓటుతోనే జబాబు చెప్పాలని,ఇంటికి పంపాలని సత్త చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బండారు శ్రీరాములు,టంటం వెంకటేష్, మంద కిరణ్‌కుమార్,రేసు రామచంద్రరెడ్డి,ఎరుకల భిక్షపతి, మునేశ్వర్, పొట్ట యాదమ్మ,గడ్డం ఈశ్వర్,యాదగిరి, బస్వారెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.



**మోత్కూర్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ పార్టీలు మరియు సంఘాల ఆద్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. సిపియం, సిపిఐ, ఏఐటియూసీ, సిఐటియుతో పాటు వివిధ యూనియన్ల ఆద్వరలో అయా గ్రామాలలో జెండాలను ఎగరవేసినారు. ఈ కార్యక్రమములో దామోదర్‌రెడ్డి, అంజయ్య, యాదగిరి, రాములు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ నర్స్,ప్రభాకర్, నర్సయ్య, రవి, మారయ్య, శ్రీను, పద్మ, అండాలు, సుదర్శన్, నరేష్ తదితరులు పాల్గోన్నారు.

**చండూర్ :** రోజురోజుకు హరించి పోతున్న కార్మికుల హక్కుల కోసం రానున్న



రోజుల్లో బలమైన ఉద్యమాలు నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలప రాజు రామలింగయ్య తెలిపారు. మే డే సందర్భంగా బుధవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం వద్ద పార్టీ నాయకులతో కలిసి పార్టీ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామలింగయ్య మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను నేటి పాలక ప్రభుత్వాలు వారి హక్కులను హరిస్తున్నాయన్నారు. కార్మికుల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉండి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, దోటి వెంకన్న, యాదవ్ జెల్లా శ్రీను, గంటా రమేష్, బండమీది వెంకన్న, సిహెచ్ ఉషయ్య, శివర్ల లింగస్వామి, అందరికా పరమేష్, చెరుకు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ టౌన్ :** మేడే స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం, కార్మిక చట్టాలను, హక్కులను రక్షించడానికి పార్లమెంటు ఎన్నికల్లో భాజపాను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బుదవారం నాడు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి గారు ఎర్రజెండాను ఎగరవేయడం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 1886లో 18 గంటలు 16 గంటలు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకునే వాళ్ళని ఈ వెట్టి



చాకిరికి వ్యతిరేకంగా 8 గంటల పనిదినం కోసం పోరాడి సాధించారని అన్నారు. ఆ సమయంలో కార్మికులపై పోలీసు కాల్పుల్లో మరణించిన కార్మికుని రక్తంలో తడిసిన బట్టలే ఎర్రజెండాగా ఎగురవేశారు. 1890 నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా మేడే నిర్వహించుకుంటున్నారని తెలిపారు. 1823లో మద్రాసు పట్టణంలో కార్మిక నాయకుడు సింగర్ వేలు మొట్టమొదటిసారిగా మేడేను నిర్వహించారని, ఆ అమరవీరులు పోరాడి సాధించిన ఎనిమిది గంటల పనిదినం నేడు భారతదేశంలో ప్రమాదానికి గురి అవుతుందని బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు తేచ్చిందని అవి సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు పోరాడే హక్కు భేరసారాలు, పోరాడే హక్కు అనేక సంక్షేమ పథకాలు అన్ని రద్దు చేస్తూ కార్పొరేట్లకు, ధనవంతులకు అనుకూలంగా చట్టాలు తెచ్చిందని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమరశీలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో పాసిస్ట్ పార్టీ బిజెపి అధికారంలో ఉందని అది మతోన్మాదం పెంచి పోషిస్తున్నదని అధికారం కోసం మత ఉన్మాదం రెచ్చగొడుతుందని భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తేవాలని తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పట్టుదలతో చేపట్టిన సార్వత్రిక సమ్మె లక్షలాది మందితో కార్మిక కర్షక మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ బలమైన ఉద్యమాన్ని నిర్మించామని, రాబోయే కాలంలో సమస్యల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధమవుతామని పాలకులు కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని లేనిచో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొత్తగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనిచో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తిరిగి అధికారం రాకుండా చూడడమే నేడు కార్మిక వర్గం, ప్రజల ముందున్న పెద్ద సవాల్ అని బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం అంతా బిజెపిని ఓడించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, బండ శ్రీశైలం, సిహెచ్ లక్ష్మీనారాయణ, సయ్యద్ హాషం పాలడుగు ప్రభావతి, పుచ్చకాయల నర్సిరెడ్డి, ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, గంజి మురళీధర్, మల్లం మహేష్ పాల్గొన్నారు.









**నూతనకల్ :** బిజెపి పదేళ్ల పాలనలో ప్రజా, కార్మిక వర్గాన్ని విస్మరించి కార్పొరేట్ సంస్థలకు అనుకూ లంగా బాహాటంగా పని చేస్తుందని, సామాన్యులకు, పేదలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో 138వ మే డే ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రగతి శీల భవన నిర్మాణ కార్మిక సంఘం( ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద, బస్టాండ్ సెంటర్ వద్ద, యడవల్లి, ఎల్కపల్లి, లింగం పల్లి, తాల్లసింగారం గ్రామాలలో, హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో, ఏపీజీవీబీ బ్యాంకు వద్ద, గ్రోమోర్ వద్ద, మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చిల్పకుంట్లలో ఐఎఫ్‌టియు జెండాలను ఎగురవేశారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల మోడీ పాలనలో ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరించారని అన్నారు. మతోన్మాద ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలపై, కార్మిక వర్గ హక్కులపై మోడీ ప్రభుత్వం దాడులు కొనసాగించందన్నారు. కార్మికుల సంక్షేమం,హక్కులకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మత,కుల,బాషా విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. దేశంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషిస్తూ ఉపాధి భద్రతను గాలికి వదిలేసారని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేశారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ వనరులను, సంపదలను అంబానీలకు,అదాని లకు కారు చౌకగా అమ్మేశారని దుయ్యబట్టారు. ప్రైవేటీకరణ విధానాలను మోడీ పాలనలో మరింత జోరు అందుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్ టి యు) మండల అధ్యక్షులు ఎస్కే బాబ్ జాని,మండల ప్రధాన కార్యదర్శి నక్క ఎల్లయ్య, బాలకృష్ణ, శ్రీనివాస్, బుచ్చయ్య, ప్రభాకర్, గంగరాజు, సుదర్శన్, వెంకన్న, జిల్లా శ్రామిక హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మూరగుండ్ల మధు, ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు పచ్చిపాల లింగయ్య, మరికంటి రమేష్ ,తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ళ గోపాల్, గ్రామ అధ్యక్షులు చంద్రయ్య, ఉపాధ్యక్షులు కూసు ఉప్పలయ్య, గంట సైదులు,రామకృష్ణ, శ్రీకాంత్, నాగరాజు ,ఉపేందర్, వీరయ్య మారగాని రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పట్టణ, మండల వ్యాప్తంగా బుధవారము మేడే పురస్కరించుకొని కార్మికులు ,కర్షకులు ,సిపిఎం ,సిఐటియు , ఐఎన్ టియుసి, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించి ఘనంగా మే డే వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి ,సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప ఏమీ లేదు అని ప్రపంచ కార్మికులు ఏకమై అధిక పని గంటల నుండి విముక్తి కోసం పోరాటం చేసి కార్మికుల హక్కులను సాధించుకున్న రోజు మేడే అని అన్నారు .మేడే స్ఫూర్తితో కేంద్ర బీజేపీ ప్రభుత్వం అలంబిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి కార్మికుల హక్కులను సాధించుకోవాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కోడె బాల నరసింహ ,మండల కార్యవర్గ సభ్యులు ప్రసాదం విష్ణు ,కోట రామచంద్రారెడ్డి ,పట్టణ నాయకులు జగన్ ,లక్ష్మయ్య ,అనిల్ రెడ్డి ,యాదగిరి ,కృష్ణ ,క్రాంతి ,సత్తయ్య , ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షుడు కుక్క దానయ్య, కుక్క కుమార్ ,చెన్నబత్తిని యాదగిరి ,కీర్తి భాస్కర్ ,గునిగంటి వెంకటేష్, సామల సుధాకర్ రెడ్డి, కుక్క బాలరాజు ,నల్ల పరమేష్, సుమన్, ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షులు కొండమడుగు సత్తయ్య ,ఉపాధ్యక్షులు చేరాల ప్రేమ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి గోరకంటి నవీన్ ,సహాయ కార్యదర్శి శ్యామల లింగస్వామి ,కోశాధికారి పోనమౌని ధనంజయ్ మరియు కార్మిక నాయకులు తంగళ్ళ దశరథ కురుమ ,బుగ్గ నాగేష్ ,మోటి మల్లేష్ ,పెద్దల మల్లేష్ ,పొనమోని సాయిలు సభ్యులు వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

***హాలియా :*** టిఎస్‌యుటిఎఫ్ హాలియా ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం చేయడం జరిగినది. సీనియర్ యుటిఎఫ్ సభ్యులు, గౌరవ సలహాదారు కోడుమూరి వెంకట్ రాంరెడ్డి మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా ప్రపంచ కార్మికులందరి త్యాగాల ఫలితమే ఈ మేడే అని, ఐక్య పోరాటాల ద్వారా తమ ఆశయాలను సాధించుకోవడానికి మేడే స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజు, అనుమల మండల అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు పెద్దవూర మండలం అధ్యక్షులు సయ్యద్ మియా, సీనియర్ యుటిఎఫ్ నాయకులు లింగయ్య, అనుముల మండల కోశాధికారి ప్రతాప్ పాల్గొన్నారు.

***చింతపల్లి :*** ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని చింతపల్లి మండలం, గోడుకొండ్ల వీటి నగర్‌లో హమాలి యూనియన్, గ్రానైట్ హమాలి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి చేల్లం. పాండురంగారావు అరుణ పతాక నిగరవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ 1920లో పుట్టిన మొట్టమొదటి సంఘం ఏఐటియుసి అని, కార్మికుల హక్కులు సాధించడంలో ప్రధాన భూమిక పోషించిందని కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, ఇప్పుడు ఉన్నటువంటి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు మార్చడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని, కార్మికుల హక్కులను కాలరాశి ప్రయత్నం చేస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఈ సందర్భంగా అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయిస్తూ వారికి కావలసినటువంటి భద్రత హెల్త్ కార్డ్స్ తక్షణమే ఇవ్వాలని వారి కుటుంబాలకు భరోసాగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని, దేశ సంపాదన సృష్టించే కార్మికులను నిర్లక్ష్యం చేస్తే కార్మికుల ఆగ్రహాన్ని కూడా చవిచూడాల్సి వస్తుందని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులతో పాటు ఇతర నిర్మాణ కార్మికులకు కూడా ఇన్సూరెన్స్ సదుపాయాన్ని వారికి కావాల్సిన భద్రత, రిక్షా అమాలి ఇతర కార్మికులకు వర్తించే విధంగా ప్రభుత్వం ఆలోచించేయాలని ఆయన అన్నారు. ఎంతోమంది వీరుల రక్త తరఫునతో కార్మికుల పండుగగా జరుపుకోవడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేస్తూ వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత భరోసాగా ఈఎస్ఐ సదుపాయాన్ని కూడా 50 ఏళ్లు పైబడిన కార్మికులకు పెన్షన్ సదుపాయాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు పుల్లెంల నరసింహ, అంజయ్య, ఆనందు, గ్రానైట్ హమాలీ యూనియన్ భాస్కర్, గణేష్, రాజశేఖర్, ఈశ్వరయ, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రానైట్ అమలు యూనియన్ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరిగింది.

***భూదాన్‌పోచంపల్లి :*** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో బుధవారము మే డేను పురస్కరించుకొని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మేడే జెండాను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పోచంపల్లి పట్టణ నాయకులు పగడాల శివ చేతుల మీదగా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా చికాగో నగరంలో యాజమాన్యానికి వ్యతిరేకంగా కార్మికుల తిరుగుబాటు 12 గంటల పని రద్దు చేసి ఎనిమిది గంటల పని దినం సాధించుకోవడం కోసం సమ్మె చేస్తున్న కార్మికులపై యాజమాన్యం విచక్షణ రహితంగా కాల్పులు జరిపి క్రూరంగా అనేకమంది కార్మికులని హత్యగావించింది. కార్మికుల పారుతున్న రక్తం లో నుంచి పుట్టిన ఎర్రజెండానే నేడు మేడే 138వ జెండాగా మేడేస్ఫూర్తి తో కార్మికులు అందించిన త్యాగాల ఫలితమే నేడు ఎనిమిది గంటల పని దినం సాధించుకున్న గొప్ప చరిత్ర కలిగిన రోజని అన్నారు.మోడీ ప్రభుత్వం పాసీస్టు నిర్బంధాన్ని నియంత పాలన తీసుకురావడం కోసం కార్మిక కర్షక వ్యతిరేకమైన కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని హిందూ పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని శ్రామికుల శ్రమ దోపిడీ చేస్తున్న పెట్టుబడి దారి సామ్రాజ్యవాద కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించి ఎనిమిది గంటల పని విధానం కై కొట్లాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి ఎర్రజెండాను చేతికి అందించిన అమరవీరుల ఆశయాలకై ఈ 138 మేడే గ్రామ గ్రామాన ప్రతి కార్మిక కారా?నాలలో జరపాలని వారన్నారు. కార్మిక హక్కుల కోసం కొట్లాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన అమరవీరుల ఆశయాలని తుంగలో తొక్కి నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన కార్మిక చట్టాలను నూతన అటవీ సంరక్షణ నియమాలను రైతాంగ మెడకు ఉరితాడుగా బిగిస్తుందని మండిపడ్డారు .పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని అనేక ఆందోళన చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని వారు దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిచ్చిన అమలు చేసే పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం లేదని ఆయన అన్నారు. నల్లధనం మొత్తం బయటకు తీసి పేద,మధ్యతరగతి ప్రజలకు పంచుతానని ప్రగల్బాలు పలికిన కేంద్ర ప్రభుత్వ సంస్థలు మొత్తం ప్రైవేటుపరం చేశాడని నూతన ఉద్యోగాలు లేకుండా చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చేస్తుందని హిందూ ముస్లిం ల మధ్య కుల,మత చిచులు పెట్టి కాలాన్ని గడుపుతున్నారని ,దేవుళ్ళ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే ఈ ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టే పరిస్థితిలో లేదని వారన్నారు. రక్తం మొత్తం ధారబోసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని తుంగలో తొక్కడం కోసం నేడు 12 గంటల పని విధానాన్ని అమలులోకి తీసుకొస్తున్న నరేంద్ర మోడీ ఆర్థిక విధానాలను ప్రజలు కార్మిక కర్షకులు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి సూరిబాబు ,రంజిత్, మనోహర్ ,ప్రతాప్ సింగ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** చింతపల్లి మండల వ్యాప్తంగా ఏఐటియుసి నాయకులు హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మాల్ వెంకటేశ్వర్‌నగర్, తక్కలపల్లి, చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. చింతపల్లి మండలం ఎలక్ట్రీషియన్ సంఘం ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించిన ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చికాగో నగరంలో జరిగిన సమరంలో కార్మికుల నెత్తుటి మరకలే నాటి ఏఐటీయూసీ అన్నారు. 1920 ఆనాటి నుండి భారత దేశంలో అనేక హక్కుల కోసం, పోరాటాలు, నిర్వహించి కనీస వేతన చట్టాన్ని, పిఎఫ్, ఈఎస్ఐ చట్టాన్ని ,8 గంటల పని దినాన్ని సాధించుకున్నది ఏఐటీయూసీయే అని అన్నారు. ఎన్నెన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు, చేసి 44 లేబర్ కోడ్లను సాధించుకుంటే కేంద్ర ప్రభుత్వం కుదించి పెట్టుబడిదారులకు అనుకూలంగా వత్తాసు పలికి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్. జిల్లా సమితి సభ్యులు, వట్టికోటి శ్రీకాంత్, ఎలక్ట్రీషియన్ సంఘం మండల అధ్యక్షుడు శేఖర్, యండీ జావీద్, సిహెచ్ ప్రవీణ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

***కొండమల్లేపల్లి :*** కొండమల్లేపల్లి మండలంలో కార్మికుల దినోత్సవం సందర్భంగా



కార్మికుల కొరకు సాగర్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన స్థలంలో ఐఎన్ టీయూసి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చే సంవత్సరం మే డే వరకు కార్మికుల కొరకు ఒక కార్యాలయ నిర్మాణం ఏర్పాటు చేయాలని కార్మికులు ఎంపిపి ని కోరడం జరిగింది.. దానికి ఎంపిపి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి జిల్లా కార్యదర్శి సైదాచారి, నియోజకవర్గం అధ్యక్షులు పొట్టపాక మురళీకృష్ణ, జిల్లా నాయకులు దూదిమెట్ల యాదగిరి, ఆల్ మోటార్ ఫీల్డ్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి శేఖర్, మక్బుల్, శ్రీనివాస్, జితేందర్, తిరుపతయ్య, సైదులు, రామాచారి, శ్రీనివాస చారి, రాములు, మహేష్, వెంకటయ్య, శేఖర్ రెడ్డి, హనుమంతు, తిరుమల తిరుపతి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

***నడిగూడేం :*** మండల వ్యాప్తంగా కార్మికులు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లొ ఏఐటీయసీ, ఐఎన్‌టీయసీ, సిఐటీయూ, టిఎన్‌టీయసీ కార్మిక సంఘాలు మేడే నిర్వహించాయి. మండల కేంద్రం లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లొ భవననిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎం.డి అఫ్జల్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం లో ఉన్న కార్మికులందరు తమ హక్కుల సాధనకు కలిసి కట్టుగా ఉద్యమాలు చేసి తమ హక్కులను సాధించు కోవాలన్నారు. కార్మికులందరు లేబర్‌కార్డులను పొందాలన్నారు. ఈ సంధర్బంగా పేద కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసారు. ఈకార్యక్రమాల్లొ ఏఐటీయసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లామాజీ అధ్యక్షులు లతీఫ్,సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,ఏనుగుల వీరాంకజనేయులు,సిఐటీయు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, హౌస్ వైరింగ్ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బూరుగడ్డ థామస్,పేయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నోసిన రవి,భవన నిర్మాణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి మల్లికార్జున్,మాజీ అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్, నాయకులు ధనయ్య,దేవరంగుల వీరయ్య, దుర్గారావు, గోపాల్,గుంజా వెంకన్న, లక్ష్మయ్య,రాము,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

***మునగాలలో...*** మండల వ్యాప్తంగా కార్మికులు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లొని అన్ని గ్రామాల్లొ ఏఐటీయసీ, ఐఎన్‌టీయసీ, సిఐటీయూ, టిఎన్‌టీయసీ కార్మిక సంఘాలు మేడే నిర్వహించాయి. మండల కేంద్రం లో సిఐటీయూ, ఎఐటీయూసీ ల సంఘాల నాయకులు జెండాలు ఆవిష్కరించి సమావేశాలు నిర్వహించారు.

# దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

## బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం

## బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం అన్నారు. బుధవారము భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. దేశాభివృద్ధి మోడీ తోనే అసాధ్యమని భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్, రాష్ట్ర నాయకులు సురికంటి రంగారెడ్డి, జిల్లా నాయకులు మేకల చొక్కా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బైరు వెంకటేశం గౌడ్, సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మణ్ గౌడ్, బండి మల్లేష్ గౌడ్, మండల ఎస్టీ మోర్చ నాయకులు కే లింగం నాయక్ ,గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు ఎర్ర కంట్లం మహేష్ గౌడ్,చింతల ఉపేందర్ ,ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రం గౌడ్ ,ఉపాధ్యక్షులు బండి గోవర్ధన్ గౌడ్, కోశాధికారి గరిసే మురళి, రాజు నాయక్, పెద్దిరెడ్డి నరసింహ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మల్లాపురం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర వాటర్ ఫిల్టర్ నూతన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మల్లాపురానికి మంచినీరు అందించాలని లక్ష్యంతో ప్రజా అభిప్రాయ కమిటీ వేసి కమిటీ ద్వారా గ్రామ పురోహితులు రామ్మూర్తి శర్మతో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్రే విజయ వీరయ్య వీచేశారు. మాజీ సర్పంచ్ పల్లెపాటి బాలయ్య, మాజీ ఉపస ర్పంచ్ పల్లెపాటి మాధవులు, గ్రామ పెద్దలు వేముల మాధవరెడ్డి, కారింగుల కిష్టయ్య, నరసిములు, శిఖ అరవింద్, మారబోయిన బాలరాజు, పెద్దోళ్ల ఐలయ్య ఒగ్గు కృష్ణ ఎర్ర బాలయ్య కొండం సత్తయ్య గడసంతల ఆంజనేయులు ఓరుగంటి సత్తయ్య గడసంతల మల్లేష్ మంద కృష్ణ శిఖశ్రీకాంత్ పాల్గొన్నారు.

# రాజపేట రోడ్ షోలో మాట్లాడుతున్న మునుగోడు ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం భువనగిరి పార్లమెంటు పరిధిలోని రాజపేట్ లో రోడ్ షోలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ , బ్లాక్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్నను ఏ విధంగానైతే మెజారిటీతో గెలిపించిరో అదే స్ఫూర్తితో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కూడా నాకు మెజారిటీ ఇచ్చి గెలిపించగలరు. అదే కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో నన్ను ఆశీర్వదించి పార్లమెంట్ పంపించండి పార్లమెంట్లో మీ గొంతుక నైత తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు 9 లక్షల కోట్ల అప్పు చేశాడు. అప్పు తీసుకొచ్చి ఏం చేశావో చెప్పమంటే సమాధానం లేదు. కాళేశ్వరం కట్టి కమిషన్లు తీసుకొని లక్షల కోట్లు దోచుకున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని ఇవ్వలేదు. పేదలందరికీ పెన్షన్ అందలేదు. ఏ ఒక్కరికి రేషన్ కార్డ్ ఇవ్వలేదు. దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 150 రోజులు గడిచే సమయానికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్లు ఉచిత విద్యుత్, వచ్చే ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తాము. ఒక్కసారి అవకాశం ఇవ్వండి, ఆశీర్వదించండి. మే 13 న జరిగే ఎన్నికలలో భారీ మెజారిటీతో నన్ను గెలిపించండి ఎమ్మెల్యే బీర్ల ఐలన్న గారితో కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తా

### భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి

# బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించండి

### – బిజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్శిత్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించండి అని గౌడ్ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని పులిపల్పుల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడు  బూర నర్సయ్య గౌడ్ అని తెలిపారు. కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని  భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించి ప్రధానికి మద్దతుగా నిలవాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి బిజెపి కార్యకర్త కంకణ భద్దులై పని చేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లే వివరించాలన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా బూర నర్సయ్య గౌడ్ ఎంపీగా గెలిపించండి అని ఓటర్లను అభ్యర్థించారు. బిజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియెజక వర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్య క్షులు దర్శనం వేణు కుమార్ ,జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర పబ్లిసిటీ సిటీ కార్యదర్శి ముంగి ధనుంజయ,నియెజక వర్గ ప్రభారి మధుమెహన్, రాష్ట్ర నాయకులు భవనం మధు సూధన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు కంభంపాటి నర్సంహ్మా, బొల్గురి రమేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మొగుదాల లింగస్వామి, అక్కెనపల్లి సతీష్,మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ కొత్త శంకర్ కర్నాటి లింగయ్య, ఏర్పుల క్రాంతి కుమార్, బొల్గురి కృష్ణ, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, బిజెవైయం మండల అధ్యక్షులు కారింగ్ అనీల్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్, సోషల్ మీడియా మండల కన్వీనర్ వీరమల్ల వెంకటేష్ గౌడ్ పాల్లొన్నారు.

**మునుగోడు :** నిరం తరం ప్రజా సమస్య లపై పోరాడే నాయ కుడు బూర నర్సయ్య గౌడ్‌ను  అత్యధిక మెజార్టీతో గెలిపిం చండి అని బిజెపి జిల్లా అధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్ ఓటర్లను కోరారు. బుధవారం మునుగో డు మండల కేంద్రం లో ఇంటింటి ప్రచా రంలో భాగంగా  వివిధ కులవృత్తుల వారినీ కలిసి వారి సమస్యలు తెలుసు కుంటూ ఓట్లను అభ్యర్థించారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించండి అని వారి యొక్క కులవృత్తులను, నేత కార్మికుల కొరకు మగ్గం నెసినారు.రజక వృత్తిదారుల కొరకు బట్టలు ఇస్త్రీ చేసినారు. కులవృత్తులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం గురించి కులవృత్తులవారికి వివరించారు. భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ బ్యాలెట్లో 4 నెంబర్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల నాయకులు ఏర్పుల నాగేష్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి సాజిద్,మునగాల శ్రీనివాసచారి మేకల మహేష్, వట్టికోటి గణేష్,యాట నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### – మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల పట్టణ కేంద్రం లోని పి.బి గార్డెన్లో బంగారు గడ్డ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశమును మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 16.వ వార్డులో అత్యధిక మెజార్టీ తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, మోగుదాల రమేష్, బొబ్బిళ్ళ మురళి, ఆవుల యేసు, ఎండి యెజాస్, కానుగుల వెంకటయ్య, ఉడుగు శ్రీనివాస్, ఎండి హన్ను బాయ్, చౌటే బాయ్, బత్తుల విప్లవ్, ఎండి ఖలీల్, శ్రీశైలం, క్రిష్ణ పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

# ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న రాసూరి శ్యాం కుమార్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మేఘసిటీ నవకళ వేదిక, మదర్ ఫౌండేషన్ వారు డాక్టర్ బి.ఆర్  అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు సందర్భంగా రాసురి శ్యామ్ కుమార్ ఏడిఈ టిఎస్ఎస్ పిడిసిఎల్, చౌటుప్పల్  తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పనిచేస్తున్న వారికి విద్యుత్ శాఖలో, సమాజంలో తను చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి అత్యున్నత పురస్కారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు 2024ను బుధవారం రవీంద్రభారతి హైదరాబాద్ లోప్రధానం చేయడం జరిగింది. నిర్వాహకులు శ్యామ్ కుమార్  చేసిన సేవలను గుర్తుచేస్తూ ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆర్ రవీందర్, జిల్లా కార్యదర్శి బొట్ల రాజేష్,  చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు చింతపల్లి సూర్యనారాయణ, డివిజన్ కార్యదర్శి ముత్యాల బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ బోదులో జంగయ్య, కోశాధికారి మచ్చలింగం, చౌటుప్పల్ సబ్ డివిజన్ లీడర్ భాస్కర్, మహిళా ప్రతినిధి కట్ట కృష్ణవేణి, డివిజన్ సీనియర్ నాయకులు ఎం యాదగిరి తదితరులు  పాల్గొన్నారు.

### 8వ వార్డు సీతానగర్‌లో

# బర్రె జహంగీర్ ఇంటింట ప్రచారం

భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పార్లమెంట్ కాంగ్రేస్ అభ్యర్ది చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలు కోరుతు భువనగిరి పట్టణంలోని 8వ వార్డు సీతానగర్‌లో భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఇంటింట ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్బంగా మాటలాడుతు తెలంగాణ ప్రజలకు ఇటివల శాసన



సభ ఎన్నికల సందర్బంగా ఇచ్చిన ఆరు గ్యారంటి పథకాలలో 5 పధకాలను అమలు చేస్తుందని, మిగిలిన పథకంను ఎన్నికల అనంతరం అమలు చేస్తుందని వివరించారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం మరల అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన రిజర్వేషన్లను తీసివేస్తారని తెల్పారు.అందుకే కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావాలంటే భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రేస్ అభ్యర్ది చామల కిరణ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో సిరిపంగ నాగరాజు,ఉడత రమేష్, భరత్ గౌడ్, చందుపట్ల సుధాకర్,అంజనేయులు,కూర నాగేంధర్,స్వామి తదితరులు పాల్గోన్నారు.

# శ్రీ లక్ష్మి మోటార్స్‌కు ఉత్తమ ఆల్ రౌండర్ అవార్డు



మోత్కూర్  మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని శ్రీ లక్ష్మి మోటార్స్‌కు నల్లగొండ డీలర్ వెంకట రమణ హీరో షోరుం ఆద్వర్యంలో 2023-24 సంవత్సరానికి ఉత్తమ ఆల్ రైడర్ అవార్డును నిర్వాకులు మెట్టు మంగేష్,గణేష్‌లకు వెంకట రమణ నిర్వాహకులు గట్టు వెంకన్న ,రామ్మోహన్ చేతుల మీదగా అందజేసారు. ఈ సందర్బంగా మంగేష్ మరియు గణేష్ మాటలాడుతు తమకు ఈ అవార్డు రావడం చాల సంతోషకరం అని తెల్పారు. ఈ సందర్బంగా వినియోగదారులకు మరింత సేవ చేస్తామని తెల్పారు.

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి  గ్రామ పంచాయతీ నుండి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి సమక్షంలో పది కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. చేరిన వారిలో రావుల గోవర్ధన్, కూర లక్ష్మయ్య, వస్కుల రవి, గాదగోని రమేష్, కూర రాజు తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, పెద్దిశెట్టి సుధాకర్, ఎంపీటీసీ రాణి రాజు నాయక్, కూర సాలయ్య, నేనావత్ శ్రీను, యాదగిరి, దేవేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు బిఆర్ఎస్ పార్టీ వద్దు... ఎమ్మెల్యే రాజన్నే కావాలి

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసల పర్వం**

**- రోజు రోజుకు బిఆర్ఎస్ పార్టీని విడుతున్న కార్యకర్తలు**

**- నిర్వేదంలో బిఆర్ఎస్ పార్టీ ...?**

**- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న నేరటోనిగూడెం బిఆర్ఎస్ కార్యకర్తలు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మాకు బిఆర్ఎస్ పార్టీ వద్దు మునుగోడు ఎమ్మెల్యే రాజన్నే కావాలి అని బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కడుతున్నారు. బుధవారం మండలంలోని సింగారంతో పాటు గ్రామ పంచాయతీ పరిధిలోని నేరటోనిగూడెంకు చెందిన బిఆరెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అందరూ కలిసిమెలిసి సమన్వయంతో పని చేసి భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. చామల కిరణ్ కుమార్ రెడ్డికి గెలుపు ముఖ్యం కాదు మెజార్టీ ముఖ్యమని ఆయన కార్యకర్తలకు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్ట్‌గా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నేరటి సైదులు, యంపల్ల యాదగిరి, నేరటి స్వామి(బాలు), యంపల్ల లింగయ్య, నేరటి నగేష్, నేరటి దశరథ, నేరటి యాదయ్య, పోలగొని హుస్సేన్, యంపల్ల లింగయ్య, యంపల్ల భీమయ్య, నేరటి పరమేష్, యంపల్ల కృష్ణయ్య, యంపల్ల పెద్ద లింగయ్య, నేరటి పెద్దమల్లయ్య, నేరటి స్వామితో పాటు సింగారం గ్రామానికి చెందిన జినుకుంట్ల మల్లయ్య నకరికంటి ఆడవయ్య లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పున్న కైలాస్ నేత,డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నారబోయిన రవిముదిరాజ్, ఎంపిపి కర్నాటి స్వామి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ ఎంపిపి పోలగొని సత్యం, జిల్లా నాయకులు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంభం భూపాల్ రెడ్డి, జిల్ల వెంకన్న, జంగం రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, ఈద రాములు, పంతంగి సుధాకర్, చంద్రయ్య, పొనుగోటి భాస్కరరావు, గొట్టిముక్కుల దేవేందర్, ఎడ్ల ముత్తయ్య, శేఖర్, పానగంటి అంజయ్య, వంపు యాదయ్య, లక్ష్మయ్య, పగడాల యాదయ్య పాల్గొన్నారు.



# గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



చండూరు, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం నిన్న ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో చండూరు మున్సిపాలిటీకి చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్టేట్ మొదటి ర్యాంక్, స్టేట్ రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు శాలువాలు కప్పి, మెమొంటోళ్లను అందించి ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో 10/10 జిపిఎ సాధించిన ఐదుగురు విద్యార్థులు పాలకూరి దృవిత, కారింగు నిఖిల్ కుమార్, మేకల చందన, వట్టి రక్షిత, బోడ శ్రీవిద్య మరియు 9.8/10 జిపిఎ సాధించిన సయ్యద్ అయేషా అంజూం, మురారి శెట్టి శ్రీ తేజస్విని, గంజి అనూష, గొంది స్రవంతి, భూతరాజు చంద్రస్మిత, ముంజంపల్లి చరణ్ ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుతూ, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యధిక మంది విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించడం మునుగోడు నియోజక వర్గానికి గర్వకారణమని, ఈ విద్యార్థులందరూ భవిష్యత్తులో బాగా కష్టపడి చదివి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సైంటిస్టులుగా తయారై భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశించారు. ప్రతి సంవత్సరం మంచి ఫలితాలు సాధిస్తున్న గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను, ఉపాధ్యాయ బృందంను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, ఏఎస్ఎన్ మూర్తి, బంధనాదం సురేష్, దోటి వెంకన్న, అనంత చంద్రశేఖర్, నల్లగంటి మల్లేష్, గండూరి జనార్ధన్, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మన్నే క్రిశాంక్‌ని అరెస్ట్ చేయడం దారుణం

**మాజీ మంత్రి జగదీష్ రెడ్డి**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మన్నే క్రిశాంక్‌ని అరెస్ట్ చేయడం దారుణం... రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తుంది... పోలీసులు హైడ్రామా చేస్తున్నారు... వెంటనే అరెస్ట్ చూపించాలి. దీనిపై డీజీపీ స్పందించాలి. పోలీసుల రూపంలో ఎవరైనా కిడ్నప్ చేశారా అన్నది తెలాలి. ఎన్నికల కమిషన్‌కు కూడా పిర్యాదు చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అరాచకాలు పెరిగిపోయాయి. బిఆర్ ఎస్ కార్యకర్తలలపై దాడులు చేస్తున్నారు. అక్రమ దాడులు చేస్తున్నారు. పోలీసులు కూడా కాంగ్రెస్ కార్యకర్తలలాగా వ్యవహరిస్తున్నారు. అందరి చరిత్ర నమోదు చేస్తున్నాం... రాష్ట్రంలో కాంగ్రెస్ పనిఖతం అయింది. ఓటమి గ్రహించి, పోలీసులతో దాడులు చెపిస్తున్నది కాంగ్రెస్...కాంగ్రెస్ చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పోలీసులు సంయమనం పాటించాలి. స్టేట్ మీడియా కన్వీనర్ క్రిశాంక్ అరెస్టను ఖండిస్తునం. కేంద్రం ఒక్క నోటీస్ పంపిస్తే సీఎం రేవంత్ గడ గడ లాడిపోతున్నాడు. వణికి పోతున్నాడు....పాలన పక్కన బెట్టి రేవంత్ టైంపాస్ చేస్తున్నాడు. కేస్‌లు, జైలులు అంటూ రేవంత్ కాలం వృధా చేస్తున్నాడు. దుర్మార్గమైన అక్రమ కేసులతో కార్యకర్తలు మానసిక క్షోభ అనుభవిస్తున్నారు. రేవంత్‌వి అన్ని డ్రామాలే...జానారెడ్డి లాంటి వ్యక్తి కూడా అబద్ధాలు మాట్లాడుతున్నాడు...జానారెడ్డి పెద్దరికం నిలుపుకోవాలి. నిను చేసిన అభివృద్ధి చూపిస్తా.. జానారెడ్డి చర్చకు సిద్ధమా,ఉమ్మడి నల్గొండ జిల్లాలో పదేళ్లు మంత్రి గా వుండీ కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసిన.. పార్టీలు చూడలే.. అభివృద్ధి ఏజండాగా పని చేసిన.. రాజకీయ లబ్ధి కోసం చూడలే...జానారెడ్డి సొంత నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపించిన... దీనిపై చర్చకు సిద్ధమా, నాగార్జునసాగర్‌లో జానారెడ్డి చేసింది ఏమి లేదు... మిము వచ్చిన తర్వాత మాత్రమే అభివృద్ధి జరిగింది. నిన్న రైతు బంధు అందరికి ఇవ్వలేదు అని స్వయానా వ్యవసాయ మంత్రి తుమ్మల ఒప్పుకున్నాడు. మరి ఇప్పుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మలను చెప్పుతో కొడతాడా,,, దీనిపై సమాధానం చెప్పు కోమటిరెడ్డి. మంత్రులకు పిచ్చులు లేస్తున్నాయ్. కేసీఆర్ రోడ్ షోలతో కాంగ్రెస్ వాళ్ళు వణుకుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పునాదులు కదులుతున్నాయి... కేసీఆర్ ప్రభంజనం చూసి కాంగ్రెస్ వాళ్ళ లాగులు తడుస్తున్నాయ్.

# ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణలో ప్రవర్తనా నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు

**- జిల్లా ఎస్పి చందనా దీప్తి**



***నల్లగొండ జిల్లా బ్యూరో***

పార్లమెంట్ ఎన్నికలు నేపథ్యంలో ఎన్నికల ప్రచార కరపత్రాలలో తప్పనిసరిగా ప్రవర్తన నియమావళి ప్రకారం ముద్రించాలని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రచార కరపత్రాలలో ప్రచురణకర్త పేరు, చిరునామా,ప్రింటర్ పేరు ఉండాలని, ఈ కరపత్రాలు ఎవరికి వ్యతిరేకంగా ఉండకూడదని, అంతేకాక ఏదైనా కులం, మతానికి అనుకూలంగా కానీ, కోర్టు కేసులకు సంబంధించిన అంశాలు లేకుండా నియమ నిబంధనలను పాటిస్తూ ప్రచురించాలని తెలిపారు. పై ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి కరపత్రాలను ముద్రించి నట్లయితే సంబంధిత వారి పై 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 127 ఏ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# యాదాద్రీశుని సేవలో నేవీ అధికారులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నేవీ అధికారులు. కుటుంబ సమేతంగా బుధవారం రోజున స్వామివారిని దర్శించుకున్నారు. రాజేష్ పెండర్కర్ ఫ్లాగ్ కమాండర్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్(తూర్పు ప్రాంతం) అలాగే రాష్నిష్ సేథ్ రేర్ అడ్మిరల్ స్టేషన్ కమాండర్ వీరు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వీరు ప్రత్యేక ఏర్పాట్లు నడుమ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులచే వేద ఆశీర్వచనం అర్చకులు అందించగా.ఆలయ ఈవో భాస్కర్ రావు వీరికి స్వామివారి లడ్డు ప్రసాదంతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని కూడా అందజేశారు. వైస్ అడ్మిరల్ శ్రీ రాజేష్ గారు ఎంతో మహిమాన్వితమైన ఈ క్షేత్రమును దర్శించి శ్రీ స్వామి వారి ఆశీస్సులు పొందడము పూర్వజన్మ సుకృతముగా భావిస్తున్నానని పేర్కొని మాడవీధులు ఆలయ పరిసర ప్రాంతములు తిరిగి పరిశీలన చేసియున్నారు. ఈ సంధర్భముగా ఆలయ విశిష్టతను, పునర్నిర్మాణ వివరములు కార్య నిర్వహణాధికారి నేవి అధికారులకు వివరించారు. నేవి అధికారులు ఆలయ నిర్వహణ తీరు పట్ల భాస్కర్ రావు కార్య నిర్వహణాధికారిని ఆలయ అధికారులను అభినందించియున్నారు.